www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
గురువారం | 09 | జూలై | 2026
పేజీలు : 8

## ఎస్ఐఆర్ డిజిటలైజేషన్‌లో తప్పులకు తావివ్వొద్దు



పారదర్శకంగా ప్రక్రియ పూర్తి చేయాలి: కలెక్టర్

7లో

# అధ్యయనం-పోరాటంతోనే ప్రత్యామ్నాయం




- పెరుగుతున్న ప్రైవేటీకరణ ప్రమాదం
- మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి





**ప్రజాపక్షం/భద్రాచలం :** నిరతర అధ్యయనం, అలుపెరగని ప్రజా పోరాటాల తోనే ప్రత్యామ్నాయం సాధ్యమవుతుందని మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి తెలిపారు. భద్రాచలంలో జరుగుతున్న సిపిఐ రాజకీయ శిక్షణా తరగతుల్లో భాగంగా బుధవారం ఆయన సిపిఐ ఎదుర్కొంటున్న సవాళ్లు, అధిగమించే మార్గాలు అనే అంశాన్ని బోధించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మొదటి తరం కమ్యూనిస్టు నాయకులు కమ్యూనిజాన్ని అధ్యయనం చేసి దేశ పరిస్థితులకు అన్వయించారని ఆయన తెలిపారు. పాలనలో వస్తున్న మార్పులు దగ్గిన ప్రజా సంబంధాలు ప్రజల ఆలోచనా విధానంతో కమ్యూనిస్టు పార్టీలు కొత్త సవాళ్లను ఎదుర్కుంటున్నాయన్నారు. సరళీకరణ ప్రైవేటీకరణ ప్రపంచీ కరణ తర్వాత ఆర్థిక సామాజిక పరిస్థితుల్లో మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. అది క్రమేపీ ఇప్పుడు హక్కుల హననానికి సంఘాల నిషేదానికి దారితీస్తుందన్నారు. ఇదే సమయంలో దేశ సంపద కొందరి చేతుల్లోనే పోగుపడుతోందని ఆయన తెలిపారు. బిజేపి అధికారంలోనికి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా ప్రైవేటీ కరిస్తోందని, భవిష్యత్‌లో ప్రభుత్వ రంగం లేకపోతే ఉద్యోగ ఉపాది కల్పన రంగాలకు రిజర్వేషన్లకు పెనుముంపు రానుందని ఆయన చెప్పారు. గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడం ద్వారా ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించవచ్చని శ్రీనివాసరెడ్డి సూచించారు.

మిగతా 2లో..

# రైతు మేళాకు సర్వం సిద్ధం



**ప్రజాపక్షం/ చింతకాని :** చింతకాని మండలం జగన్నాథపురం (మత్కేపల్లి) క్రాస్ రోడ్డు వద్ద నేడు నిర్వహించే రైతు మేళాకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. ఆధునీక వ్యవసాయ పద్ధతుల ప్రదర్శనను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జూలై 10న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొనే రైతు ఆశీర్వాద సభకు సంబంధించిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి జగన్నాథపురంలోని కార్యక్రమ ప్రాంగణాన్ని కలెక్టర్ దివాకర టిఎస్ సందర్శించారు. రైతు మేళా స్టాళ్లు, ప్రధాన వేదిక, భోజన శాలలు, పార్కింగ్ ప్రదేశాలు, ప్రజల రాకపోకల మార్గాలు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య ఏర్పాట్లు,

-ఆధునీక వ్యవసాయ పద్ధతులపై అవగాహన, ప్రదర్శన
-ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు
-జగన్నాథపురం వద్ద ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

వైద్య శిబిరాలు, విద్యుత్, సమాచార కేంద్రాలు తదితర ఏర్పాట్లను క్షుణ్ణంగా కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు విజ్ఞానం, సాంకేతికత, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ఒకే వేదికపై పరిచయం చేయాలనే లక్ష్యంతో

మిగతా 2లో..

- కేంద్ర నిధుల వినియోగంపై ఆరా
- జిల్లాలో పర్యటిస్తున్న కేంద్ర బృందాలు
- ఇప్పటికే మూడు మండలాల్లో పూర్తి
- త్వరలో అకడమిక్ బృందాల ఏర్పాటు
- అంతా తాత్కాలికమేనా ?




# బడుల బాగుకు సోషల్ ఆడిట్..!

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** బడులను బాగుచేసేందుకు కేంద్ర బృందాలు జిల్లా వ్యాప్తంగా సోషల్ ఆడిట్ మొదలు పెట్టాయి. కేంద్ర ప్రభుత్వం ఇక్కడి విద్యకు 60 శాతం వాటా, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం వాటాని వెచ్చిస్తున్న విషయం తెలిసిందే. కేంద్రం ఇస్తున్న 60 శాతం వాట తెలంగాణ రాష్ట్రంలో సద్వినియోగం అవుతుందా లేదా అనే అంశంపై కేంద్ర ప్రభుత్వం సోషల్ ఆడిట్ నిర్వహిస్తోంది. ఇందు కోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర రాజధాని నుండి మూడు బృంధాలు సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్నాయి.

**నిధుల వినియోగంపై పూర్తి ఆరా...**

కేంద్రం వెచ్చిస్తున్న 60 శాతం వాటా నిధుల వినియోగంపై పూర్తి ఆరా తీస్తున్నారు. ఇందులో భాగంగా పిల్లల తల్లిదండ్రులు, హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో విడివిడిగా సమావేశం నిర్వహించి వివరాలు సేకరిస్తున్నారు. ఇందులో భాగంగా బడి పరిస్థితులు, చదువులు, ఉపాధ్యాయుల పనితీరుపై తల్లిదండ్రులను

మిగతా 2లో..

# రైతు మేళాకు సర్వం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

రైతు మేళాను నిర్వహిస్తున్నామన్నారు. వ్యవసాయ, ఉద్యానవనం, పశు సంవర్ధక, మత్స్యశాఖ, పాల ఉత్పత్తి, సేంద్రియ వ్యవసాయం, వ్యవసాయ యాంత్రీకరణ, ఆధునీక సాగు విధానాలు, విలువ ఆధారిత ఉత్పత్తులు, ప్రభుత్వ పథకాలపై వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు కేవలం ప్రదర్శనలు మాత్రమే కాకుండా ఆధునీక వ్యవసాయ యంత్రాల పనితీరును ప్రత్యక్షంగా చూసే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. అధిక దిగుబడులు అందించే సాగు పద్ధతులు, నీటి పొదుపు సాంకేతికత, పంటల వైవిధ్యీకరణ, విలువ ఆధారిత వ్యవసాయంపై ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు, రైతులతో ప్రత్యక్షంగా మమేకమై వారి సందేహాలను నివృత్తి చేసేలా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో రైతు మేళాకు హాజరై కొత్త సాంకేతికత, ప్రభుత్వ పథకాలు, మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. జూలై 10న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొనే రైతు ఆశీర్వాద సభకు రైతులు, ప్రజలు లక్షలాదిగా హాజరయ్యే అవకాశం ఉన్నందున భద్రతా ఏర్పాట్లను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని పోలీస్ శాఖాధికారులకు సూచించారు. ట్రాఫిక్, పార్కింగ్ ప్రాంతాలు, అత్యవసర సేవలు, వైద్య బృందాలు, అగ్నిమాపక



బృందాలు, కమాండ్ కంట్రోల్ వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేసేలా అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ముఖ్యమంత్రి సభకు వచ్చే వాహనాల కోసం ఏర్పాటు చేసిన పార్కింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ట్రాఫిక్ రూట్ మ్యాపులను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలకు ముందస్తు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ, పశు సంవర్ధక, ఉద్యానవన, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య ఆరోగ్య, మిషన్ భగీరథ, ఇంజనీరింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బడుల బాగుకు సోషల్ ఆడిట్..!

(మొదటిపేజీ తరువాయి)

ఆడుగుతుండగా, టీటర్లను మాత్రం పాఠశాల పరిస్థితులు, ప్రధానోపాధ్యాయుని కలుపుగోలు తనం, బడిని సమన్వయం పరచడం వంటి అంశాలపై ఆరా తీస్తున్నారు. మరో ప్రక్క ప్రధానోపాధ్యాయున్ని సైతం పలు అంశాలు అడిగి తెలుసుకోవడం తోపాటు ఉపాధ్యాయుల సహకారం, విధి నిర్వహణ వంటి అంశాల్లో కూపీ లాగుతున్నారు. ఇక పిల్లలతో కూలంకుషంగా మాట్లాడుతున్న సోషల్ ఆడిట్ బృందాలు పాఠశాల వాతావరణం,ఉపాధ్యాయులు చదువులు చెప్పే విషయం, నేర్పించే తీరు, మధ్యాహ్న భోజన పథకం, పరిసరా పరిశుభ్రత, డ్రిల్, మౌళికసదుపాయాలు, మంచినీటి వసతి వంటి అంశాలను అడిగి తెలుసుకుని రికార్డు చేసుకుంటున్నారు. కేంద్రప్రభుత్వం అందిస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేస్తుందా, లేక దుర్వినియోగం చేస్తుందా అనే అంశాలను ప్రత్యేకంగా రికార్డు చేస్తున్నారు. గ్రాంట్‌లు, ఫండ్స్, క్యాష్‌బుక్ తదితర అంశాలను నిషితంగా చూస్తున్నారు.

**ఇప్పటికే మూడు మండలాల్లో పూర్తి :** కేంద్ర సోషల్ ఆడిట్ బృందాలు ఇప్పటికే ఇల్లాలో మూడు మండలాల్లో పర్యటించింది. అన్నపురెడ్డిపల్లి, ఇల్లెందు, సుజాతనగర్ మండలాల్లో పర్యటించి వివరాలు సేకరించారు. ప్రతీ అంశాన్ని ఖచ్చితత్వంతో చూస్తున్న బృంధాలు నివేదికలు తయారు చేసి కేంద్రానికి పంపించనున్నాయి. జిల్లాలోని అన్ని మండలాల్లోని బడుల్లో ఈ సోషల్ ఆడిట్ నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఏ రోజు ఏ బడి వెళతారో చెప్పరు కానీ ఆకస్మికంగా పర్యటించి అప్పటి ప్రస్తుత పరిస్థితులను కూడా పరిగణలోనికి తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**త్వరలో అకడిమిక బృందాలు :** విద్యా ప్రమాణాలు మరింత మెరుగు పరిచేందుకు విద్యాశాక మరోసారి అకడమిక్ బృందాల ఏర్పాటను కొనసాగించనుంది. ఈ అకడమిక్ బృందాలు త్వరలో జిలాల్లో పర్యటించనున్నాయి. ఇప్పటికే కేంద్ర సోషల్ ఆడిట్ బృందాల పర్యటన సాగుతుండగా మరో సారి అకడమికి తనిఖీ బృందాలు రానుండటంతో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు సంసిద్ధంగా ఉండాలని ఇప్పటికే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రైమరీ స్కూళ్లకు 8 బృందాలు, అప్పర్ ప్రైమరీ స్కూళ్లకు 2, హైస్కూళ్లకు 2 కలిపి మొత్తం 12 బృందాలు జిల్లాలో పర్యటించనున్నాయి. ఇప్పటికే దాదాపుగా బృందాల ఏర్పాటు పూర్తయినట్లు తెలుస్తోంది. ఇందులోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నిత్యం తనిఖీల్లోనే ఉండాల్సి ఉంటుంది. ఇలాంటి క్రమంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసేందుకు ఇప్పటికే డిఇఓలు ఆర్డర్లు తయారు చేశారు.

**ఎఫ్ఎల్ఎన్ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి :** ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా ప్రతీ క్లస్టర్‌లో ఎక్కువ విద్యార్థులున్న మూడు పాఠశాలలను ఎఫ్ఎల్ఎన్ కాంపిటెంట్ పాఠశాలలుగా విద్యాశాఖ గుర్తించనుంది. ఈ పాఠశాలలను ప్యానల్ బృందాలు నెలకోసారి సందర్శించి విద్యార్థులు లక్ష్యాలు రీచ్ అయ్యేలా ఉపాధ్యాయులకు అకడమిక్ సపోర్టు అందించాల్సి ఉంటుంది. ఈ బృందాలు ఇంతటితో ఆగకుండా మండల స్థాయి రివ్యూలు నిర్వహించాల్సి ఉంటుంది. అనంతరం వివరాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. ప్రతీ రెండు మాసాలకు ఒక సారి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో స్పాట్ అసెస్మెంట్ నిర్వహిస్తారు. తనిఖీ వివరాలు అదే రోజున తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అదే విధంగా అకడమికి రిజిష్టర్‌లో కూడా ఈ బృందాలు డేటా రికార్డు చేయాల్సి ఉంటుంది. బడులు స్థితి గతులు, ఉపాధ్యాయుల పనితీరు, మౌళిక సదుపాయాల కల్పన కోసం ఏర్పాటయ్యే అకడమిక్ బృందాలు విద్యాప్రణాలను మరింత మెరుగు పరిచేందుకే అని నిపుణులు చెబుతున్నారు.

**జిల్లాలో విద్యాశాఖ పరిస్థితి ఇది :** జిల్లాలో 1079 బడులున్నాయి. చాలా బడుల్లో మౌళిక సదుపాయాలు కరువే. జిల్లాలో ఇంకా 707 ఉపాధ్యా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పది మంది కంటే తక్కువ విద్యార్థులున్న బడులు 97, ఒకే విద్యార్థి, ఒకేఒక్కటీచర్ ఉన్నవి 9, 384 బుడల్లో వంట షెడ్లే లేవు. ఆట స్థలాలు చాలా వరకు లేవు, కనీసం మరుగుదొడ్లు లేని పాఠశాలలు 37 ఉ ండగా చాలా బడుల్లో పారిశుధ్య లోపం తాండవిస్తోంది. మౌళిక సదుపాయా కల్పనకు కలెక్టర్ ఈ మధ్య కాలంలో 19 లక్షల 50 వేల నిధులు విడుదల చేశారు. ఇంకా పనులు ప్రారంభం కాలేదు. ప్రహరీ గోడలు లేని బడులు 237, సగం ప్రహరీ కోడ ఉన్నవి 136 ఉన్నాయి.

**పాత చింతకాయ పచ్చడి తీరేనా :** దశాబ్దాల కాలంగా ప్రభుత్వ బడులు నిర్లక్ష్యానికి గురవుతుంటే పట్టించుకునే వారే కరువయ్యారు. కేంద్ర నుండి వస్తున్న 60 శాతం వాటాను ఇక్కడి ప్రభుత్వం సరిగా వినియోగించడం లేదనే వాదన ప్రస్తుత బడుల పరిస్థితిని బట్టి చేస్తే తేటతెల్లమవుతోంది. ఎన్ని సోషల్ ఆడిట్ బృందాలు పర్యటించిన పాతచింతకాయ పచ్చడి చందంగానే ఉంటుందని, అంతా తాత్కాళికమే అంటూ పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు బాహాటంగా ఆరోపణలకు దిగుతున్నారు. ప్రభుత్వ బడుల తీరు మారాలంటే కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న వాటాను వేరే వాటికి మళ్లించకుండా నూటికి నూరు శాతం విద్యావ్యవస్థ మెరుగుపడేందుకు వినియోగించాలి. అకడమిక్ బృందాలు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు పెంచాలని విద్యావేత్తలు అభిప్రాయ పడుతున్నారు.

## గ్రామపంచాయతీ సమగ్రాభివృద్ధిపై శిక్షణ

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** గ్రామపంచాయితీ సమగ్రాభివృద్ధి, ప్రణాళికపై సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులకు నయోజకవర్గాల వారీగా నేటి నుండి రెండు రోజుల పాటు నియోజకవర్గాల వారీగా శిక్షణ ఇవ్వనున్నట్లు డిఆర్‌డిఓ విద్యాచందన తెలిపారు. ఈ శిక్షణ మొదటి రోజు ఉదయం 10 గం. నుండి సాయంత్రం 5 గం. వరకు కొత్తతగూడెం క్లబ్‌లో కొత్తగూడెం, ఇల్లెందు, వైరా నియోజకవర్గాల వారికి భద్రాచలంలోని వీరభద్రా పంక్షన్ హాల్లో భద్రాచలం, పినపాక నియోజకవర్గాల వారికి, , రెండో రోజు పదవ తేది నాడు పట్వారిగూడెంలోని చలకాని ఆదమ్మ ఫంక్షన్ హాల్లో అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన వారికి శిక్షణా కార్యక్రమం ఉంటుందన్నారు.



గ్రామపంచాయితీల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక తయారీ, గ్రామాల అవసరాలు గుర్తింపు, పాధాన్యతా నిర్ణయం, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనపై ఈ శిక్షణలో అవగాహన కల్పించనున్నారు. సంబంధిత నియోజకవర్గాలకు చెందిన సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు తప్పని సరిగా హాజరు కావాలని సూచించారు.

## అధ్యయనం-పోరాటంతోనే ప్రత్యామ్నాయం

(మొదటిపేజీ తరువాయి)

ఈ శిక్షణ తరగతుల్లో భారతీయ చరిత్ర, సంస్కృతి ఆర్ఎస్ఎస్ వక్రీకరణ అనే అంశాన్ని డి సోమసుందర్, పార్టీ కార్యక్రమం అనే అంశాని యుగల్ రాయలు, మతం మతోన్మాదం, కేంద్ర ప్రభుత్వం మతోన్మాద ఎజెండా అనే అంశాన్ని ఎస్ వేణుగోపాల్ బోధించారు. ఈ శిక్షణా తరగతులకు జమ్ముల జితేందర్ రెడ్డి ప్రిన్సిపాల్, కల్లూరి వెంకటేశ్వర్లు వైస్ ప్రిన్సిపల్‌గా వ్యవహరించగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొంగరలో మరో విగ్రహం లభ్యం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలంలోని కొంగర గ్రామంలో బుధవారం మరో విగ్రహం లభ్యమైంది. రఘునాథ్ భట్టర్ అనే రైతు పొలంలో మట్టి చదును చేస్తుండుగా, మంగళవారం 200 ఏళ్ల నాటి విగ్రహం బయటపడిన విషయం తెలిసిందే. అదే ప్రాంతంలో బుధవారం వ్యవసాయం పనులు చేస్తుండుగా శివుడు విగ్రహం బయటపడింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పురాతన కాలం నాటి విగ్రహం లభించిన చోట ఒక పెద్ద గ్రామంలో ఉండేదని, ఇంకా ఇక్కడ మరో 5 విగ్రహాలు ఉండే అవకాశం ఉందని పలువురు వేదపండితులు, అర్చకులు పేర్కోంటున్నారు. ఆ ప్రాంతం అంతా దేవాలయాలు, పెద్ద గ్రామం ఉంటుందని.. గ్రామస్తులు. చర్చించుకుంటున్నారు. అయితే ఈ ప్రాంతం ను పురావస్తు శాఖ. దేవాదాయ శాఖ అధికారులు సందర్శించి, పురాతన కాలం నాటి విగ్రహాలు, సంపద లభించే అవకాశాలు ఉన్నట్లు గ్రామస్తులు పేర్కోంటున్నారు. ఒకే చోట రెండు పురాతన విగ్రహాలు లభ్యం కావటంతో స్థానికులు పెద్ద సంఖ్యలో చేరుకుని పూజలు చేస్తున్నారు.

## వాడ, వాడన రాజశేఖర్ రెడ్డి జయంతి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఉమ్మడి రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి డాక్టర్.వై.ఎస్.రాజశేఖర్రెడ్డి జయంతిని బుధవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పలు చోట్ల విగ్రహాలకు పాలాభిషేకం, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మరి కొన్ని చోట్ల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. నేలకొండపల్లి లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, రేగూరి వాసవి, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు. కోనాయిగూడెం లో జరిగిన కార్యక్రమంలో గ్రామ కమిటి అధ్యక్షుడు పాకనాటి కన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి రాజేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పూలపల్లి సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో ఖరీఫ్ పంట పెట్టుబడి సాయం కింద రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధుల జమ చేసిన సందర్భంగా బూర్గంపాడు మండల కాంగ్రె స్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రూ 2లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, ఉచిత విద్యుత్ వంటి పథకాలతో ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా రాజేష్ నియామకం



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ బూర్గంపాడు మండల అధ్యక్షుడిగా కేసుపాక రాజేష్ నియమితులయ్యారు. ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ ఛైర్మన్ గద్దల రమేష్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా రాజేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పినపాక ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లు, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, రాష్ట్ర ఎస్సీ సెల్ ఛైర్మన్ కావంపల్లి సత్యనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ ఛైర్మన్ గద్దల రమేష్‌లకు ధన్యవాదాలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ, ఎస్సీ సెల్ బలోపేతానికి కృషి చేస్తానని రాజేష్ పేర్కొన్నారు.

## రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/వైరా:** వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, రాష్ట్ర హస్తకళల సంస్థ మాజీ ఛైర్మన్ నాయుడు సత్యారాయణ, సుడా ఛైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ మార్క్‌ఫెడ్ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల10వ తేదీన చింతకాని మండలం జగన్నాధపురంలో జరిగే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి. రైతు ఆశీర్వాద పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ కట్ల సంతోష్, మార్కెట్ ఛైర్మన్ బోళ్ళ గంగారావు, మహిళా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరు సీతారాములు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శీలం చంద్రశేఖర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, పమ్మి అశోక్, వీరంశెట్టి సీతారాములు, వడ్డే నారాయణ, ఫణితి శ్రీనివాసరావు, వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫారాల సేకరణ వందశాతం జరగాలి




**-బిఎల్‌వోలు, బిఎల్ఏలు సమన్వయంతో పనిచేయాలి**
**-రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని, పంపిణీ చేసిన ఫారాలు ఓటరుచే పూరించి తిరిగి బిఎల్‌వోకు ఇవ్వడం వంద శాతం జరగాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజ, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలు వివరాలు ఓటరుచే పూర్తి చేసిన తర్వాత తిరిగి బిఎల్‌వోకు అప్పగించడం కీలకమన్నారు. ఓటరు వివరాలతో పూర్తి చేసిన ఫారాలు బిఎల్‌వో తీసుకున్న తర్వాత అట్టి ఫారాలు డిజిటలైజేషన్ చేస్తారని ఇట్టి వారి పేర్లు మాత్రమే ఓటరు డ్రాఫ్ట్ రోల్‌లో వస్తాయన్నారు. ప్రతి ఒక్క ఓటరు తమ ఎన్యూమరేషన్ ఫారాలు పూర్తి చేసి అందించాలన్నారు. ఈ ప్రక్రియలో ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వామ్యం కావాలన్నారు. జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ 99.07 శాతం పూర్తయిందని కేవలం 3,744 మంది ఓటర్లకు సంబంధించి అందుబాటులో లేకపోవడం, వివరాలు లభ్యం కాకపోవడంతో పంపిణీ కాలేదన్నారు. ఇప్పటి వరకు 31.57 శాతం ఎన్యూమరేషన్ ఫారాలు ఓటరుచే వివరాలు పూరించిన తర్వాత తీసుకోవడం జరిగిందని డిజిటలైజేషన్ ప్రక్రియ చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు క్రియాశీలకంగా ఉండి వివరాల సేకరణలో సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్‌డిసి సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగ డిటి అన్సారీ, సూపరింటెండెంట్ ఎంఏ రాజు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైఎస్ఆర్ జయంతి

**పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్,**
**సుడా చైర్మన్ దుర్గాప్రసాద్**





**ప్రజాపక్షం/వైరా:** వైరాలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు స్వర్గీయ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 77వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, సుడా చైర్మన్ దుర్గాప్రసాద్, బొర్రా రాజశేఖర్, నాయుడు సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ , మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగా రావు, మహిళా జిల్లా కాంగ్రేస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మండల, పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరు సీతారా ములు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శీలం చంద్రశేఖర్‌రెడ్డి రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, సుడా చైర్మన్ దుర్గాప్రసాద్ మాట్లా డుతూ వైఎస్.రాజశేఖర్‌రెడడ్డి మరణించినా నేటికి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని, ఆరోగ్యశ్రీ పథకం ప్రతి పేదవాడికి అండగా నిలిచింది, ప్రతి విద్యార్ధికి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చి అండగా నిలిచాడు. అన్నదాతలకు నేనున్నా అనే భరోసా ఇచ్చిన నాయ కుడు రాజశేఖర్‌రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పమ్మి అశోక్, వీరంశెట్టి సీతారాములు, వడ్డే నారాయణ, ఫణితి శ్రీనివాసరావు, వివిధ మండలాల కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓవర్‌మ్యాన్ గ్రేడ్-బి ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలి



**సత్తుపల్లి జీఎంకు ఏఐటియూసి వినతి**

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** కేడర్ స్కీమ్ ప్రకారం అర్హత సాధించిన సీనియర్ మైనింగ్ సర్దార్లకు (ఓఎంహెచ్) వెంటనే ఓవర్‌మ్యాన్ గ్రేడ్‌బి ప్రమోషన్లు కల్పించాలని ఏఐటియూసి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఏఐటియూసి సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సముద్రాల సుధాకర్ మాట్లాడుతూ 2016, 2017 బ్యాచ్‌లకు చెందిన సీనియర్ మైనింగ్ సర్దార్లు కేడర్ స్కీమ్ ప్రకారం మూడేళ్ల సర్వీసు పూర్తి చేసి ప్రమోషన్‌కు అర్హులైనప్పటికీ, ఓవర్‌మ్యాన్ ఖాళీలు లేవు అనే కారణంతో వారి ప్రమోషన్లను నిలిపివేశారని తెలిపారు. అయితే ప్రమోషన్లు ఇవ్వకుండా వారితోనే ఓవర్‌మ్యాన్ విధులు నిర్వహింపజేయడం వల్ల సంస్థలో ఉన్న వాస్తవ ఖాళీలు బయటపడడం లేదని, దీనివల్ల అర్హులైన ఉద్యోగులకు రావాల్సిన ప్రమోషన్లు దాదాపు మూడు సంవత్సరాలుగా ఆలస్యమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కేడర్ స్కీమ్ ఉద్దేశ్యానికి విరుద్ధంగా కొనసాగుతున్న ఈ విధానాన్ని వెంటనే సవరించి, అర్హులైన అందరికీ ఓవర్‌మ్యాన్ గ్రేడ్‌బి ప్రమోషన్లు కల్పించాలని కోరారు. అలాగే అప్పటి వరకు సీనియర్ మైనింగ్ సర్దార్లతో ఓవర్‌మ్యాన్ విధులు నిర్వహింపజేయకుండా, వారి హోదాకు సంబంధించిన విధులనే అప్పగించాలని డిమాండ్ చేశారు. సంస్థలో ఉన్న ఓవర్‌మ్యాన్ ఖాళీలను కూడా తక్షణమే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు.డిమాండ్లను యాజమాన్యం పరిష్కరించకపోతే ఈ నెల 22వ తేదీ తొలి షిఫ్ట్ నుంచి సీనియర్ మైనింగ్ సర్దార్లు కంపెనీ జారీ చేసిన ఆఫీస్ ఆర్డర్ ప్రకారం తమ హోదాకు సంబంధించిన మైనింగ్ సర్దార్ విధులు మాత్రమే నిర్వహిస్తారని ఏఐటియుసి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి. సూర్యప్రకాశ్, ఆర్. భరణి, ఎల్. సుశీల్ కుమార్, టి.ఉపేంద్ర చారి, చి. సత్యప్రకాశ్, ఎస్. రాజ్‌కుమార్, ఎస్. రవీందర్, ఉపేంద్ర, అప్పసర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆశీర్వాద ముగింపు సభను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/మధిర మున్సిపాలిటీ:** ఈ నెల10వ తేదీన మధిర నియోజ కవర్గంలోని చింతకాని మండలంలో జగన్నాధపురం క్రాస్ రోడ్డు వద్ద నిర్వహించనున్న రైతు ఆశీర్వాద ముగింపు సభను విజయవంతం చేయాలని మధిర పట్టణ, మండల కాంగ్రేస్ పార్టీ నాయకులు పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మధి ర పట్టణ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు తలపుల వెంకటేశ్వర్లు, మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయ్ మాట్లాడుతూ రైతు సంక్షే మానికి అంకితమైన ఈ మహాసభకు కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, రైతుల పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సభకు హాజరయ్యే ప్రజల సౌకర్యార్థం మధిర మండలం నుం చి 180 బస్సులను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. నియోజకవర్గం నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతుల అభ్యు న్నతి, వ్యవసాయ రంగ అభివృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ ముగింపు సభ కాంగ్రేస్ పార్టీకి ప్రతిష్టాత్మకమని పేర్కొంటూ, ప్రతి కార్యకర్త బాధ్య తగా భావించి సభ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# కేంద్ర సెక్రటరీ నిర్వహించిన విసిలో పాల్గొన్న కలెక్టర్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** న్యూఢిల్లీ క్యాబినెట్ సెక్రటేరియట్ నుండి సెక్రటరీ (కో ఆర్డినేషన్) మనోజ్ గోవిల్ బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే తెలంగాణలో చేపట్టిన నీటిపారుదల, రైల్వే ప్రాజెక్టుల పురోగతిని, కాజీపేట విజయవాడ మూడవ రైల్వే లైన్ (విద్యుద్దీకరణతో సహా) ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూ సేకరణ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాకు సంబంధించి కాజీపేట విజయవాడ మూడవ రైల్వేలైన్ విద్యుద్దీకరణ ప్రాజెక్టు కోసం పెండింగ్‌లోఉన్న 0.786 హెక్టార్ల భూ సేకరణను 2026 మే నెలలో పూర్తి చేసి సమస్యను పరిష్కరించినట్లు కలెక్టర్ దివాకర టిఎస్ వీడియో కాన్ఫరెన్స్‌లో వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్‌డిసి సదానందం, సంబంధిత శాఖల అధికారులు, కలెక్టరేట్ భూ సేకరణ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# శిథిల భవనాన్ని పరిశీలించిన చంద్రకళ



**ప్రజాపక్షం/వైరా:** వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తామని, వైరా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ డాక్టర్ చంద్రకళ మురళీకృష్ణ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపా చంద్రకళను కళాశాల ప్రిన్సిపాల్ నవీనజ్యోతి కోరడంతో బుధవారం కళాశాలను కాపా చంద్రకళ పరిశీలించారు. ఈ సందర్భంగా శిధిలావస్థల్లో ఉన్న భవనాన్ని పరిశీలించి, దీనివలన విద్యార్థులకు కలుగుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. వెంటనే శిధిలావస్థలో ఉన్న భవనాన్ని తొలగించడానికి కృషి చేస్తానని తెలిపారు. కళాశాలలో గ్రంధాలయం కొరత, కళాశాలలో స్వీపర్, స్కావెంజరు లేకపోవడం వలన కలుగుతున్న ఇబ్బందులను మున్సిపల్ చైర్‌పర్సన్ దృష్టికి కళాశాల ప్రిన్సిపాల్ తీసుకెళ్లడం జరిగింది. ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ సహకారంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్.నవీనజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాం



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** వైఎస్ఆర్ స్ఫూర్తితో తాము ప్రజలకు సేవ చేస్తున్నామని, ఆయన చూపిన బాటలో నడవటం తమకు గర్వంగా ఉందన్నారు. వైఎస్ఆర్ సబ్బండ వర్గాల పక్షపాతన్నారు సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డా.వై.ఎస్. రాజశే ఖర రెడ్డి 77వ జయంతి సందర్భంగా బుధవారం సత్తుపల్లి మున్సిపా లిటీ పరిధిలోని మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ విగ్రహా నికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌ప ర్సన్ రిహన బేగం కమల్ పాషా, వైస్ చైర్‌పర్సన్ బొంతు సుమలత, పట్టణ కాంగ్రేస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, సత్తుపల్లి మండల కాంగ్రేస్ అధ్యక్షుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, సీనియర్ నాయ కుడు మందపాటి ముత్తారెడ్డి, కొత్తూరు ఉప సర్పంచ్ రామ్మోహన్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ, మండల కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రేస్, యూత్ కాంగ్రేస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి



**ప్రజాపక్షం/మధిర మున్సిపాలిటీ:** మధిర పట్టణంలోని కాంగ్రేస పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మధిర మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్‌కుమార్, పట్టణ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ సామినేని సుజాత, రామనాథం, వైస్ చైర్మన్ కోనాధని కుమార్, కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు కర్నాటి రామారావు, పులిబండ్ల చిట్టిబాబు, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సూరంశెట్టి కిషోర్, నియోజకవర్గ కాంగ్రేస్ అధ్యక్షుడు తూమాటి నవీన్‌రెడ్డి, దుంపా వెంకటేశ్వరరెడ్డి, పత్తిపరపు సంగయ్య, కాంగ్రేస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, గ్రామశాఖ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,పాల్గొని డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డికి ఘనంగా నివాళులు అర్పించారు.

# టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిని కలిసిన మంత్రి తుమ్మల



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజమండ్రిలో టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిని ఆయన నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు దేశం పార్టీలో కలిసి పనిచేసిన రోజుల జ్ఞాపకాలను ఇద్దరూ గుర్తు చేసుకున్నారు. అనంతరం బుచ్చయ్య చౌదరి మంత్రి తుమ్మలను శాలువాతో సన్మానించారు. మంత్రి రాక సందర్భంగా అక్కడికి చేరుకున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలతో తుమ్మల కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించారు.

# ప్రజారోగ్య కార్యక్రమాల అమలులో సమన్వయంతో పనిచేయాలి



**-మాతా, శిశు మరణాలను తగ్గించాలి**
**-ప్రజారోగ్య కార్యక్రమాల అమలుపై కలెక్టర్ సమీక్ష**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జిల్లాలో అమలవుతున్న ప్రజారోగ్య కార్యక్రమాలను శాఖల సమన్వయంతో 100 శాతం లక్ష్యంతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిపిఎస్ వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ దివాకర టిపిఎస్ అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజతో కలిసి జాతీయ నులిపురుగుల నివారణ, డెంగ్యూ నివారణ, టిబి ముక్త్ భారత్, సంకల్ప్ కార్యక్రమాల అమలు, తల్లి, శిశు ఆరోగ్య పరిరక్షణ, ఆసుపత్రులలో మౌలిక వసతులు, క్షేత్ర స్థాయి వైద్య సేవలపై వైద్య, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రామారావు జాతీయ నులిపురుగుల నివారణ సంకల్ప్ కార్యక్రమం టిబి ముక్త్ భారత్, డెంగ్యూ నివారణ కార్యక్రమాల అమలు, లక్ష్యాలు, ఇప్పటి వరకు సాధించిన పురోగతిని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జూలై 13న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా అందించాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పిల్లలకు నిర్దేశిత మోతాదులోనే మాత్రలు అందించాలని తెలిపారు. సంకల్ప్ కార్యక్రమం ద్వారా 2027 నాటికి శిశు మరణాల రేటును తగ్గించాలని ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో ఐఎంఆర్ తొమ్మిదిగా ఉందని దానిని మరింత తగ్గించే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. గర్భిణీలకు నాలుగు తప్పనిసరి ఏఎన్‌సి పరీక్షలు నిర్వహించాలని, హైరిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించే ఆసుపత్రులకు రిఫర్ చేయాలన్నారు. గిరిజన ప్రాంతాలు, మారుమూల గ్రామాల్లో మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. తల్లి, శిశు మరణాల రేటు తగ్గించడం ప్రతి వైద్యాధికారికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని స్పష్టం చేశారు. డిఎంహెచ్‌వో, డిసిహెచ్‌ఎస్ పరిధిలోని ఆసుపత్రులకు అవసరమైన వైద్య పరికరాలు ఏమైనా ఉంటే వెంటనే ప్రతిపాదన పంపాలన్నారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం సమావేశం నిర్వహించి పెండింగ్ అంశాలు పరిష్కరించాలని సూచించారు. ప్రతి ఆశా కార్యకర్త వారానికి ఒకసారి తమ పరిధిలోని ప్రతి ఇంటిని తప్పని సరిగా సందర్శించాలన్నారు. కాలానుగుణ వ్యాధుల నివారణలో పారిశుధ్యమే అత్యంత కీలకమని కలెక్టర్ తెలిపారు. ప్రైవేటు ల్యాబ్‌లపై ప్రత్యేక నిఘా ఉంచాలని అనవసర పరీక్షలు, తప్పుడు నివేదికలు, ఎక్కువ బిల్లులు వేయడం వంటి అక్రమాలను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ పాజిటివ్ నిర్ధారణ ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ద్వారానే జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రామారావు, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ నరేందర్, అడిషనల్ డిఎంఅండ్‌హెచ్‌వో ప్రవీణ, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో వేణుగోపాలరావు, రాంబాబు, పలువురు వైద్యాధికారులు పాల్గొన్నారు.

# 28వ వార్డులో దండిగా జలభరోసా

**- శ్రీరామ్‌నగర్‌ద్వారం వద్ద మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులకు శ్రీకారం**



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే శాబాద్ మెసిరెడ్డినగర్‌లో పైప్‌లైన్ ఏర్పాటు పనులు జరుగుతుండగా, బుధవారం శ్రీరామ్‌నగర్ ప్రధాన రహదారి నుంచి కార్‌డెక్కర్‌షోరూమ్ మీదుగా వార్డు చివరి వరకు కొత్త పైప్‌లైన్ ఏర్పాటు పనులకు సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావు కొబ్బరి కాయకొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వార్డులో ప్రతి ఇంటికి నాణ్యమైన మిషన్ భగీరథ తాగునీరు అందేలా పైప్‌లైన్ విస్తరణ చేపడుతున్నట్లు తెలిపారు. పనులు నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ పనులు పూర్తయితే ప్రజలకు తాగునీటి ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నీటికుంటల నిర్మాణానికి వందశాతం రాయితీ



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** వ్యవసాయ క్షేత్రాల్లో నీటి కుంటలు నిర్మించుకునేందుకు సన్న, చిన్నకారు రైతులకు ప్రభుత్వం వంద శాతం రాయితీ కల్పిస్తుందని ఖమ్మం డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని హర్యాతండా, కోయచలక, కోటపాడు పలు గ్రామాల్లో నీటి కుంటల నిర్మాణంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ కొంగర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నీటి కుంటలను నిర్మించుకోవడం వల్ల ప్రత్యామ్నాయ నీటి వనరులు ఏర్పడతాయన్నారు. భూ గర్భ జలాల నీటి మట్టం కూడా పెరుగుతుందని తద్వారా బోర్లు, బావులలో నీటి లభ్యత పెరుగుతుందన్నారు. ఈ నీటి కుంటల నిర్మాణానికి ప్రభుత్వం ఈజిఎస్ పథకం క్రింద వంద శాతం రాయితీ కల్పిస్తుందన్నారు. వీటిని చిన్న, సన్నకారు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కర్నాటి ఉమామహేశ్వరరెడ్డి, ఏఈవోలు, ఆయా గ్రామాల సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ప్రత్యేకాధికారి



**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి, రఘునాథపాలెం మండల ప్రత్యేకాధికారి ఎండి ముజాహీద్ పరిశీలించారు. బుధవారం మండల పరిధిలోని చిమ్మపుడి ఉన్నత పాఠశాలను మండల ప్రత్యేకాధికారి ముజాహీద్ సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వంటగది పరిసరాలను, స్టోర్ రూమును పరిశీలించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మెనూ ప్రకారం ఆహారాన్ని అందిస్తున్నది లేనిది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయులు, ఇతర సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముజాహీద్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. వంటగదితో పాటు స్టోర్ రూమ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే విద్యార్థులకు అందించాలన్నారు. చిమ్మపుడి పాఠశాలలో విద్యార్థులకు అందించే భోజనం బాగుందని, పరిశుభ్ర వాతావరణంలో వంట నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. లలిత భవాని, ఉపాధ్యాయులు ఎ. వెంకటేశ్వర్‌రావు, కె. వెంకటరమణ, పిడి రజిత పాల్గొన్నారు.

# విద్యార్థులందరూ సేవాభావం కలిగి ఉండాలి



**ప్రజాపక్షం/మధిర మున్సిపాలిటీః** తాను చివరగా పనిచేసి రిటైర్డ్ అయిన మహాదేవపురం ఉన్నత పాఠశాల చిన్నారులకు నోట్ బుక్స్, పెన్నులు, మిఠాయిలు బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాధు సమాధానం, గ్రామ సర్పంచ్ వాసిరెడ్డి నాగేశ్వరరావుల చేతుల మీదుగా విశ్రాంత ఉద్యోగి బేదంశెట్టి శ్రీనివాస్ (బాబా) ఉచితంగా అందించడం జరిగింది. అనంతరం దాత బేదంశెట్టి శ్రీనివాస్, పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తితో యువతరం అంతా సేవాభావాన్ని కలిగి ఉండాలని, స్వార్థాన్ని వీడినట్లయితేనే మథర్ థెరిస్సా అబ్దుల్ కలాం, వంటి మహానుభావుల అడుగుజాడల్లో నడుస్తూ సేవా భావంతో ముందుకు సాగాలని కోరారు. అంతేకాక విద్య నేర్పిన గురువులను, పెద్దలను గౌరవిస్తూ వారి బాటలో నడుస్తూ తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బేదంశెట్టి శ్రీనివాస్ కుమారులు, బేదంశెట్టి సాయికృష్ణ, వినీత్‌లతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్‌పై కేసు నమోదు

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మంరూరల్ మండలంలోని గోళ్లపాడు గ్రామ ప్రభుత్వ చౌక ధరల దుకాణంలో తూనికల కొలతల అధికారులు వినియోగదారులకు అందుతున్న తూనికపై బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అధికారిని శ్రీలత ఆధ్వర్యంలో చేపట్టారు. రెండు కాంటాలను ఏర్పాటు చేయడంతో పాటు తూకంలో కిలోకుపైగా తేడ రావడాన్ని గమనించారు. చట్ట బద్ధ ప్రమాణాలకు అనుగుణంగా లేవని నిర్ధారించి వివరాలు సేకరించి, రికార్డులు పరిశీలించారు. అనంతరం తూనికలు, కొలతల చట్టం ప్రకారం కేసునమోదు చేశారు. విచారణ అనంతరం నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఘటనతో అన్ని రేషన్ దుకాణాల్లో తూనికల వ్యవహారంపై అధికారులు మరింత విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలి




**-ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి**
**-ఈనెల 10న విద్యా సంస్థల బంద్**
**-వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రించాలని కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 10న విద్యా సంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. బుధవారం ఖమ్మం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వామపక్ష విద్యార్థి సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి మస్తాన్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులను, కళాశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం చొరవ చూపడం లేదని విమర్శించారు. కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థల మీద ఉన్న ప్రేమ ప్రభుత్వ విద్యా సంస్థల మీద లేదన్నారు. అనుమతులు లేకుండా నడుస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలని ప్రశ్నించారు. ప్రైవేటు విద్యా సంస్థలు ఎవరికి వారు ఇష్టానుసారంగా వారికి నచ్చినవిధంగా ఫీజులను నిర్ణయించి విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేడన్నారు. ప్రైవేటు పాఠశాలలను వ్యాపార కేంద్రాలుగా మార్చారని స్టేషనరీ, యూనిఫాం, టైం, షూ సైతం తమ పాఠశాలలోనే కొనాలని విద్యార్థులు, తల్లిదండ్రులపై ఒత్తిడి తేస్తున్నారన్నారు. విద్యా రంగ సమస్యల పరిష్కారంతో పాటు ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలని కోరుతూ ఈనెల 10న జరిగే విద్యా సంస్థల బంద్‌కు విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యా సంస్థల యాజమాన్యాలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



**ప్రజాపక్షం/అశ్వారావుపేట :** అశ్వారావుపేట మండలం అచ్చుతాపురం గ్రామానికి చెందిన పాకనాటి భవాని చెందిన ఇల్లు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా అగ్నికి అహుతై పూర్తిగా దగ్ధమైన సంఘటన ఇటీవల జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు కాసాని చంద్రమోహన్, డాక్టర్ భూక్య ప్రసాద్‌రావు, జూపల్లి రమణ రావు బాధిత కుటుంబాన్ని బుధవారం పరామర్శించి రూ.6వేలు ఆర్థిక సహాయాన్ని అందచేశారు. అలాగే బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, ప్రకాశ్, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే జారే జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/అశ్వారావుపేట**
అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జన్మదిన వేడుకలను మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని ఆయన నివాసంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. పట్టణమంతా జన్మదిన శుభాకాంక్షల ఫ్లెక్సీలతో సందడి నెలకొంది. ఎమ్మెల్యే జన్మదిన వేడుకల సందర్భంగా పాలు, పండ్లు పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను నిర్వహించి సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్‌బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదినారాయణ నియోజకవర్గ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని నిరంతరం ప్రజా సేవలో నిమగ్నమై అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. అలాంటి ప్రజా నాయకుడి జన్మదినాన్ని కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలపటం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం, యువ నాయకులు జూపల్లి ప్రమోద్, బండి చెన్నారెడ్డి, తాడేపల్లి రవి, హరిబాబు, ఫణి, శ్రీను, అల్లాడి రామారావు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ డిజిటలైజేషన్‌లో తప్పులకు తావివ్వొద్దు



## -పారదర్శకంగా ప్రక్రియ పూర్తి చేయాలి: కలెక్టర్

**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. అన్నపురెడ్డిపల్లి మండలంలో బుధవారం పర్యటించిన కలెక్టర్ పోలింగ్ స్టేషన్ నెంబర్ 79 పరిధిలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. బూత్ లెవల్ అధికారులతో మాట్లాడి పురోగతిని తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో సర్వే పూర్తయిన తర్వాతే దరఖాస్తు ఫారాలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలని, ధృవీకరణ లేని వివరాలను నమోదు చేయవద్దని సూచించారు. పోలింగ్ స్టేషన్ పరిధిలో 1,012 దరఖాస్తు ఫారాల పంపిణీ పూర్తయిందని, ఇప్పటి వరకు 128 ఫారాలు అప్‌లోడ్ చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం గుట్టగూడెం గిరిజన ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థుల హాజరు, విద్యాబోధన, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు, బూత్ లెవల్ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గంజాయిపై ప్రత్యేక నిఘా.. సారాచుక్క లేకుండా చేయటమే లక్ష్యం

## ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ వి.సోమిరెడ్డి




**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** గంజాయి రవాణా లేకుండా జిల్లా సరిహద్దులలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ వి.సోమిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో ప్రారంభం కు సిద్ధంగా ఉన్న నేలకొండపల్లి ఎక్సైజ్ కార్యాలయం భవనం ను సందర్శించారు. ప్రారంభం కు సంబంధించిన ఏర్పాట్లు ను పరిశీలించారు. తక్షణమే సౌకర్యాలను ఏర్పాటు చేయాలని, వారం రోజులలో ప్రారంభించాలని ఆదేశించారు. అనంతరం ఎక్సైజ్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల తో మాట్లాడారు. ఖమ్మం ఉమ్మడి జిల్లాలోని గంజాయి ఎట్టి పరిస్థితులలో రాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా సరిహద్దులలో ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. బోర్డర్ లో మొబైల్ టీమ్ లు నిత్యం పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సారా చుక్క లేకుండా చేయటమే శాఖ లక్ష్యమని పేర్కొన్నారు. ఎక్కడైనా సారా తయారీ, విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం ఇస్తే తక్షణమై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో బైండోవర్ లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. బైండోవర్ ను ఉల్లంఘిస్తే జైలు శిక్ష, రూ.1 లక్ష జరిమానా తప్పదని హెచ్చరించారు. గతంలో బెల్లం విక్రయాలు చేసిన వారి ప్రాంతాలను రెగ్యూలర్ గా తనీఖీలు చేస్తామన్నారు. మాదక ద్రవ్యాల విక్రయాలను అడ్డుకునేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో నేలకొండపల్లి ఎక్సైజ్ సీఐ రమేష్ ఉన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు వచ్చే నెల నుంచి మధ్యాహ్నం భోజనం



## ప్రయోగత్మకంగా మధిర, ఖమ్మం కాలేజీలలో ప్రారంభం
## జిల్లా ఇంటర్ విద్యాధికారి కె.రవిబాబు

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఇంటర్మీడియట్ విద్యార్థులకు వచ్చే నెల నుంచి మధ్యాహ్నం భోజనం కార్యక్రమం ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె.రవిబాబు పేర్కొన్నారు. మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ను బుధవారం సందర్శించారు. తరగతి గదులకు వెళ్లి బోధన ను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య గురించి ఆధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో ఇంటర్లో ఈ ఏడాది నమోదు సంఖ్య పెరిగిందన్నారు. జిల్లాలోని 21 ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో ప్రస్తుతం ప్రధమ సంవత్సరంలో 2300 మంది.: ద్వితీయ సంవత్సరం లో 2850 మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు. విద్యార్థులకు ఉచిత పుస్తకాలను అందించినట్లు తెలిపారు. జిల్లాలో మదిర బమ్మం ప్రభుత్వ జూనియర్. కాలేజీలలో ప్రయోగాత్మాకంగా మధ్యాహ్నం భోజనం కార్యక్రమం ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అందుకు సంబంధించిన టెండర్ల ను పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ కాలేజీలలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. పాఠశాలను తనిఖీ చేసిన డీఈఐఓ, మండలం లోని సింగారెడ్డిపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను జిల్లా ఇంటర్ విద్యాధికారి ( మండల స్పెషల్ ఆఫీసర్) కె.రవిబాబు ఆకస్మికంగా తనీఖీ చేశారు. విద్యార్థులను వివిధ అంశాల పై అడిగి తెలుసుకున్నారు. చిన్నారులు ఇంగ్లీషు పదాలను అనర్గళంగా పలకటంతో సంతృప్తి ని వ్యక్తం చేశారు. మధ్యాహ్నం భోజనం ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి సంపత్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు జగన్నాధపురంలో రైతు మేళా



## ప్రారంభించనున్న భట్టి , తుమ్మల

**ప్రజాపక్షం/చింతకాని:** చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్డు సమీపంలో ఈనెల 10న నిర్వహించే రైతు ఆశీర్వాద సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్న నేపథ్యంలో సభా ప్రాంగణాన్ని తర్చిదిద్దుతున్నారు. ప్రాంగణం సమీపంలో వ్యవసాయ అనుబంధ శాఖలకు సంబంధించిన 150 ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ రైతును మేళా గురువారం డిప్యుటి సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించనున్నారు. ఈ స్టాల్స్‌లో నూతన వ్యవసాయ యాంత్రీకరణ, వ్యవసాయ పరికరాలు, నూతన వంగడాలు, ఎరువులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, వ్యవసాయ అనుబంధ యాప్‌ల వినియోగం, పశుసంపద, ఇతర వ్యవసాయ అనుబంధ శాఖలకు సంబంధించిన స్టాల్స్‌ను ఏర్పాటు చేసేందుకు ఆయా శాఖలు ఇప్పటికే సమాయత్తమయ్యాయి. స్టాల్స్‌లో ఉండాల్సిన ప్రత్యేకతలు, రైతులకు వివరించాల్సిన తీరు, ప్రదర్శనలను తిలకించేందుకు వచ్చే రైతులకు కల్పించాల్సిన వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ టిఎస్ దివాకర్ ఆయా శాఖల అధికారులకు బుధవారం దిశానిర్దేశం చేశారు.

### రైతు మేళాను సద్వినియోగం చేసుకోవాలి : మానస, మండల వ్యవసాయాధికారిణి

గురువారం జరిగే రైతు మేళాను మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలి. మేళాలో నూతన వ్యవసాయ యాంత్రీకరణ, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, నూతన వంగడాలు, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు, ఎరువుల వినియోగం, పశుసంపద తో పాటు పలు అంశాలపై అవగాహన కల్పించనున్నారు.

# జర్నలిస్టులకు మాజీ జెడ్‌పిటిసి శ్రీలత దంపతుల ఘన సత్కారం



**ప్రజాపక్షం/బూర్గంపాడు:**భద్రాచలంలో టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌కు మాజీ జెడ్‌పిటిసి కామిరెడ్డి శ్రీలత, రామకొండారెడ్డి దంపతులు, బీఆర్ఎస్ మండల నాయకుడు జలగం జగదీష్ హాజరయ్యారు. ఈసందర్భంగా శ్రీలత మాట్లాడుతూ డిజిటల్ యుగంలో సోషల్ మీడియా ప్రభావం, ఫేక్ న్యూస్, బాధ్యతాయుత జర్నలిజం, సమాచార వినియోగంలో అప్రమత్తత వంటి అంశాలపై మాట్లాడారు. ప్రజలకు నిజమైన సమాచారాన్ని అందించడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. టీయూడబ్ల్యూజే(ఐజేయు)ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నూతన బాధ్యతలు స్వీకరించిన బూర్గంపాడు మండల జర్నలిస్టులను కామిరెడ్డి శ్రీలత, రామకొండారెడ్డి దంపతులు శాలువాలతో సత్కరించి, సీతారాముల వారి జ్ఞాపిక, లడ్డు ప్రసాదం అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధుల విడుదలపై పాలాభిషేకం



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** రైతు భరోసా నిధులను విడుదల చేసిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు ఆళ్లపల్లి మండల కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. పినపాక ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వాసం శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా వాసం శ్రీకాంత్ మాట్లాడుతూ రైతుల ఖాతాల్లో ఎకరాకు రూ 6వేల చొప్పున రైతు భరోసా నిధులు జమ చేయడం ప్రభుత్వ రైతు సంక్షేమ నిబద్ధతకు నిదర్శనమన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ వాసం సుష్మిత, నాయకులు ఎండీ అతహర్, తులం ముత్తిలింగం, ఏకే పర్వీన్, వళ్ళాల నాగం మధు, వాసం శ్రీనాథ్, ఇనుముల ఇందుకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారుల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ఇల్లందు:** సింగరేణి అధికారులకు చెల్లించాల్సిన పీఆర్‌పీ, పే అక్రిడేషన్ వెంటనే విడుదల చేయాలని ఇల్లందు మాజీ ఎంఎల్‌ఏ, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బానోత్ హరిప్రియ నాయక్ డిమాండ్ చేశారు. సీఎంఓఏఐ ఆధ్వర్యంలో ఇల్లందు బ్రాంచ్ అధ్యక్షుడు శివప్రసాద్ అధ్యక్షతన కొనసాగుతున్న నిరాహార దీక్షకు ఆమె సంఘీభావం తెలిపారు. దీక్ష 11వ రోజుకు చేరుకోవడంపై స్పందించిన ఆమె, అధికారులే తమ హక్కుల కోసం నిరసనకు దిగడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేకుంటే వారి పోరాటానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, లక్కినేని సురేందర్, దేవిలాల్, తోట లలిత శారద, నెమలి ధనలక్ష్మి , నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధుల విడుదలపై పాలాభిషేకం




**ప్రజాపక్షం/పినపాక:** రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా పినపాక మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పేరం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు, రైతులు పాల్గొని ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ సకాలంలో నిధులు విడుదల చేయడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కూడా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు గొడిశాల రామనాథం, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు, ఉప సర్పంచులు, నాయకులు, మహిళా కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# సీఎం సభ ను విజయవంతం చేయాలి




**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఈ నెల 10 న జగన్నాధపురంలో జరిగే సీఎం రేవంత్ రెడ్డి సభ ను విజయవంతం చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... మండలం నుంచి స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతుల ను తరలింపు విషయంలో ఆయా శాఖల అధికారులు తగిన ఏర్పాట్లు తీసుకోవాలని సూచించారు. ప్రతీ బస్సు కు ఒక ఇంచార్జీని నియమించాలని సూచించారు. బస్సులు ప్రారంభం నుంచి తిరిగి గమ్యం చేరే వరకు ఇంచార్జీలు బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. మండలం నుంచి పెద్ద ఎత్తున తరలించాలని సూచించారు. గ్రామాలలో గ్రామ దీపికలతో విస్తృతంగా ప్రచారం చేయించాలని సూచించారు. గురువారం జరిగే సమ్మేళనం కు మండలం నుంచి మూడు బస్సులు సిద్ధం చేసినట్లు తెలిపారు. కావునా రైతులు సకాలంలో బస్సు ల వద్దకు చేరుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ కార్యదర్శి యం.శ్రీనివాసరావు, ఐకేపీ ఏపీఎం కె.సురేందర్, మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఏఈవో అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియాకు స్వయం నియంత్రణ అవసరం

**- హద్దులు మీరితే సామాజిక మాధ్యమమూ ప్రమాదమే**
**- మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి**





**ప్రజాపక్షం/భద్రాచలం :** మారిన మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మీడియాకు స్వయం నియంత్రణ అవసరమని వేగంగా సమాచారాన్ని చేరవేసే క్రమంలో పొరపాట్లకు ఎలాంటి ఆస్కారాన్ని ఇవ్వరాదని మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి తెలిపారు. వార్తల్లో వేగం, వ్యక్తిత్వ హననానికి దారితీయ కూడదని ఆయన సూచించారు. సోషల్ మీడియా సమాజంపై ప్రభావం అనే అంశంపై టియూడబ్ల్యూజే ఐజేయు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అక్షయ ఫంక్షన్ హాల్లో బుధవారం సెమినార్ నిర్వహించారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామ్‌నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్‌లో జ్యోతిప్రజ్వలన చేసిన అనంతరం కే శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మీడియా రంగంలో అనేక విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని, సమాచారం పాఠకునికి అత్యంత వేగంగా చేరేవిధంగా ఇంటర్‌నెట్ అందుబాటులోకి వచ్చిందన్నారు. టెలీప్రింటర్, టెలీగ్రాఫ్, ఫాక్స్ స్థాయి నుండి సాంకేతికత క్రమంగా పెరుగుతూ వచ్చిందని తెలిపారు. దీనికితోడు ఎలక్ట్రానిక్ మీడియా వచ్చిన తర్వాత సమాచారం నిమిషాల వ్యవధిలో ప్రజలకు చేరుకుందన్నారు. ఆ ఒరవడి నుండి ఇప్పుడు సామాజిక మాధ్యమాలు మరింత వేగంగా సమాచారాన్ని అందిస్తున్నాయన్నారు. ప్రింట్ మీడియాకు సంబంధించి వివిధ స్థాయిల్లో వార్తలను పరిశీలించి ఆతర్వాత తుది రూపం ఇవ్వడం జరుగుతుందని, ఎలక్ట్రానిక్ మీడియాలోనూ ఇదే పరిస్థితి ఉందన్నారు. సామాజిక మాధ్యమంలో ఇది లేకపోవడంతో కొన్ని విపత్కర పరిస్థితులకు దారితీస్తుందన్నారు. వ్యక్తులుగా సామాజిక మాధ్యమాలను నిర్వర్తించడం తమ అభిప్రాయాలను వెల్లడించే క్రమంలో తమ అభిప్రాయాలను అనుమానాలను ఆలోచనలను ఇతరులపై రుద్దే ప్రయత్నం జరుగుతోందన్నారు. అందుకే సామాజిక మాధ్యమాలకు సంబంధించి స్వీయ నియంత్రణ పాటించాలని, ప్రెస్ కౌన్సిల్‌ఆఫ్ ఇండియాలో ప్రస్తుతానికి ఎలక్ట్రానిక్ మీడియా కూడా లేదని ఆయన తెలిపారు. మీడియా సమాజోన్నతి, అభివృద్ధి హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ముందుకు సాగాలని అభిప్రాయపడ్డారు. అనంతరం నూతన కమిటీల సన్మాన కార్యక్రమాలు నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సెమినార్లో ఐజేయు సెక్రెటరీ జనరల్ సోమసుందర్, పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసన సభ్యులు డా.తెల్లం వెంకట్రావు, యూనియన్ నాయకులు మాటేటి వేణు గోపాల్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు బివి రమణారెడ్డి, జిల్లా అధ్యక్షులు జాగు వెంటరత్నం, ప్రధాన కార్యదర్శి జునుమాల రమేష్, జిల్లా, డివిజన్, పట్టణ కమిటీల బాధ్యులతో పాటు పాల్గొన్నారు.

# ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు కార్యాచరణ ప్రకటించాలి

**-కరువు, సంక్షోభం నుంచి రక్షించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలి**
**-మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్న ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ప్రజల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సమగ్ర కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఎల్‌నినోను కేవలం వాతావరణ మార్పుగా కాకుండా రైతుల జీవనోపాధి, తాగునీటి భద్రత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే కీలక సవాలుగా ప్రభుత్వం పరిగణించాలని పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులు ఎదుర్కొన్న తర్వాత స్పందించడం కాకుండా ముందస్తు ప్రణాళికతో నష్టాన్ని నివారించడం, ప్రజల ప్రాణాలు, జీవనోపాధిని కాపాడటం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధానంగా వ్యవసాయ ఆధారిత ప్రాంతం కావడంతో ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాపాతం తగ్గితే రైతులు, వ్యవసాయ కూలీలు, పశుపోషకులు, గ్రామీణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటి నుంచే అప్రమత్తంగా వ్యవహరించకపోతే కరువు పరిస్థితులు, పంటల దిగుబడి తగ్గడం, తాగునీటి కొరత, భూగర్భ జలాల క్షీణత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తాగు, సాగునీటి అవసరాలు ప్రధానంగా నాగార్జున సాగర్, గోదావరి జలాలు, మున్నేరు, వైరా, పాలేరు, కిన్నెరసాని వంటి జలవనులపై ఆధారపడి ఉన్నాయన్నారు. వర్షాభావ పరిస్థితులకు అనుకూలమైన పంటలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పంటల బీమా, వ్యవసాయ సలహా సేవలను అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లా స్థాయిలో ప్రత్యేక ఎల్‌నినో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి పరిస్థితులను నిరంతరం సమీక్షించాలన్నారు.

# 11న అరుణోదయ నాగన్న సంస్మరణ సభ



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** భారత విప్లవోద్యమ, సాంస్కృతికోద్యమ నేత అరుణోదయ నాగన్న సంస్మరణ సభ ఈనెల 11న భక్తరామదాసు కళాక్షేత్రంలో సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహిస్తున్నట్లు నాగన్న మిత్రులు తెలిపారు. బుధవారం తెలంగాణ అమర వీరుల స్తూపం వద్ద అరుణోదయ నాగన్న సంస్మరణకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగన్న మిత్రులు మాట్లాడుతూ 50 ఏళ్లుగా ఆట పాటలతో ఊరూరా తిరిగి దోపిడీ, అణిచివేత, అసమానతలు లేని సమాజం కోసం తన పాట ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేసిన గొప్ప యోధుడు నాగన్న అన్నారు. నిస్వార్థంగా, నిజాయితీగా తాను నమ్ముకున్న రాజకీయాల కోసం, ప్రజల కోసం చివరి వరకు నిలబడ్డ గొప్ప మహనీయుడు అన్నారు. ఈ సంస్మరణ సభను నాగన్న మిత్రుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. పార్టీలకు అతీతంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి అరుణోదయ, ప్రజా కళా మండలి, ప్రజా నాట్యమండలి, సాంస్కృతిక కళాకారులు, జానపద కళాకారులు, కవులు, రచయితలు హాజరవుతారన్నారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రతి ఒక్కరూ పాల్గొని నాగన్నకు ఘన నివాళులర్పించి సభను విజయవంతం చేయాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో స్పర్శ భాస్కర్, బిచ్చాల తిరుమలరావు, తాళ్లూరి వేణు, చిర్రా రవి, దేవిరెడ్డి విజయ్, విప్లవ్‌కుమార్, కట్టా శేఖర్, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు బాబురావు, ఎస్. పూర్ణచందర్‌రావు, జి. నరేందర్, వజ్జా శ్రీనివాసరావు, యు. వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, మాధవరావు, చావగాని బాబు, కొండమీది మురళీ, సిహెచ్ రాంబాబు, నాగన్న మిత్రులు పాల్గొన్నారు.

# అన్నారుగూడెం పల్లె ప్రకృతి వనానికి 120 మొక్కలు అందజేత



**ప్రజాపక్షం/తల్లాడ:** మండలంలోని అన్నారుగూడెం గ్రామపంచాయతీకి చెందిన గుబ్బల రవికుమార్ 120 మొక్కలను బుధవారం పంపిణీ చేశారు. సర్పంచి గొడ్ల ప్రభాకర్, ఉపసర్పంచి కొమ్మినేని వెంకటేశ్వర్లు సూచనమేరకు మొక్కలను అందించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ వెంకటేశ్వర్లు, నాయకులు ఈ. శ్రీనివాసరావు, పీ. హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యాలయంలో వైఎస్ఆర్ జయంతి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. బుధవారం వైఎస్ఆర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎండి ఖాదర్‌బాబా తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆరు సార్లు ఎంఎల్‌ఏగా, నాలుగుసార్లు లోక్‌సభ సభ్యులుగా పని చేశారన్నారు. 2004 నుంచి 2009 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారన్నారు. వారి పాలనలో ఉచిత విద్య, ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం, ఫీజు రీయంబర్స్‌మెంట్ వంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందారన్నారు. వారి ఆశయాలను కొనసాగించడమే వారికి మనం ఇచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ మెంబరు గజ్జెల్లి వెంకన్న, టిపిసిసి ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, అనుబంధ సంఘాల అధ్యక్షులు దొబ్బల సౌజన్య, వేజండ్ల సాయికుమార్, మొక్కా శేఖర్‌గౌడ్, బొడ్డు బొందయ్య, దర్జీ చిన్నారావు, తూములూరి లక్ష్మి నర్సింహారావు, కిలారు అనిల్ కుమార్, కొట్టే రాజశేఖర్, స్వరూప, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** రఘునాథపాలెం మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని కాంగ్రెస్ శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రిగా పలు సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి వైఎస్ఆర్ అని కొనియాడారు. వి. వెంకటాయపాలెంలో వైఎస్ఆర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, సర్పంచ్ కాపా ఆదినారాయణ, నాయకులు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిలారు అనిల్‌కుమార్, కిలారు వెంకటరమణ, మూడ్ శంకర్, తగరం ఆదాం, నాగరాజు, అనంగుల సైదుబాబు, నాయకులు పాల్గొన్నారు.

# రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఈనెల 10న చింతకాని మండలం జగన్నాథపురం లో నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ ను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రె స్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. బుధవారం కాంగ్రెస్ కార్యాల యం సంజీవరెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎండి ఖాదర్‌బాబా తదితరులు మాట్లాడుతూ గత నెల 30న జరగాల్సిన రైతు ఆశీర్వాద సభ భారీ వర్షాల కారణంగా వాయిదాపడిందన్నారు. మధిర నియోజక వర్గంలోని చింతకాని మండలం జగన్నాథపురంలో వాయిదాపడిన రైతు ఆశీర్వాద సభను ఈనెల 10న మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లు పాల్గొంటారని తెలిపారు. రైతు శ్రేయస్సే లక్ష్యంగా తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసి ప్రజా ప్రభుత్వం రికార్డు సృష్టించిందన్నారు. ఈ రైతు ఆశీర్వాద సభకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రైతులు, కాంగ్రెస్ శ్రేణులు, పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలాజీ నాయక్, దొబ్బల సౌజన్య, వేజండ్ల సాయికుమార్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, తూములూరి లక్ష్మి నర్సింహారావు, కిలారు అనిల్‌కుమార్, కొట్టే రాజశేఖర్, శ్రీనివాస్ యాదవ్, ఫరీద్ ఖాద్రి, కిరణ్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఎంజీఈలో సత్తా చాటిన కలవల సుప్రజ

**-బోనకల్ మండలానికి జాతీయ స్థాయిలో గుర్తింపు**



**ప్రజాపక్షం/బోనకల్:** మండలానికి చెందిన కలవల సుప్రజ విదేశాల్లో వైద్య విద్య పూర్తి చేసిన విద్యార్థులకు నిర్వహించే ప్రతిష్టాత్మక ఎఫ్ఎంజీఈ పరీక్షలో విజయాన్ని సాధించి మండలానికి గర్వకారణంగా నిలిచారు. దేశవ్యాప్తంగా అత్యంత పోటీతో నిర్వహించే ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం ద్వారా ఆమె తన ప్రతిభను చాటుకున్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు కూడా పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర సాధనతో జాతీయ స్థాయిలో విజయాలు సాధించవచ్చని సుప్రజ నిరూపించారని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు. తన విజయానికి తల్లి దండ్రులు, గురువులు కుటుంబ సభ్యుల ప్రోత్సహమే కారణమని సుప్రజ తెలిపారు. భవిష్యత్తులో నైపుణ్యం కలిగిన వైద్యురాలిగా ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. సుప్రజ విజయంపై కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, స్నేహితులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# సీఎం సదస్సు విజవంతానికై కమీషనర్ ఉత్తర్వులు

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఈనెల 10వ తేదీన చింతకాన్ని మండలం జగన్నాథపురంలో నిర్వహించనున్న సీఎం రైతు సదస్సు విజయవంతానికై కమీషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు రైతులను తరలించేందుకు 32వార్డులకు ప్రత్యేక అధికారులు, వార్డు ఆఫీసర్లు, బస్ ఇంఛార్జిలను నియమించారు. ప్రతి వార్డు నుంచి రైతులు, ప్రజలు నిర్ణీత సమయానిక సభా ప్రాంగానికి చేరుకునేలా రవాణా, సమన్వయం, హాజరు తదితర ఏర్పాట్లను పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు కమీషనర్ సూచించారు.